క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విజయవంతం


దెందులూరు ఆర్వో, జేసీ, లావణ్యవేణి

దెందులూరు: ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతమైందని జేసీ, ఆర్వో బీ లావణ్యవేణి అన్నారు. శనివారం దెందులూరు ఆర్వో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గానికి సంబంధించిన ఫెసిలిటేషన్ సెంటరులో పోస్టల్ బ్యాలెట్‌ను సిబ్బంది వినియోగించుకున్నారని తెలిపారు.

ప్రశాంతంగా పోలింగ్


పోస్టల్ ఓటింగ్‌కు బ్యాలెట్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నారాయణపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేటర్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగు వేసే ప్రక్రియ శని వారం నిర్వహించారు. మొత్తం 1,435 మందికి 735 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆర్వో ఖాజావలి పర్యవేక్షణలో సాయంత్రం 6.30 వరకు ఈ ప్రక్రియ కొనసాగింది. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

దెందులూరు: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటుకు, అభ్యర్థుల విజయానికి ప్రార్థించాలని ఆర్‌సీఎం ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పీ.బాలను వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, పెదవేగి మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట ప్రసాద్‌బాబు కోరారు. శనివారం సోమవరప్పాడులో సెయింట్ జాన్స్ విద్యా సంస్థల కార్యాలయంలో ప్రసాద్‌బాబు వికార్ జనరల్ బాలను కలిశారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ విజయం సాధించాలని కోరుకున్నట్లు ప్రసాద్ బాబు వివరించారు. తొలుత ఫాదర్ బాలను జానంపేట బాబు సత్కరించారు.

సంక్షేమాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

- ఐదేళ్లలో రూ.3,400 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- ఎన్నికల ప్రచారంలో అబ్బయ్యచౌదరి వెల్లడి


పెదవేగి: ఎంఆర్‌సీ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బయ్యచౌదరి


దిబ్బగూడెం నుంచి పెదవేగి మోటారు సైకిల్ ర్యాలీలో అబ్బయ్యచౌదరి


దెందులూరు: ప్రచారంలో పాల్గొన్న ఎన్ఆర్ఐ సుశీల్ కుమార్, మహిళా నేతలు


దెందులూరు: చినదళితవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్

పెదవేగి : గతంలో ఎన్నడూ చూడని విధంగా ఐదేళ్లలో రూ.3,400 కోట్ల వ్యయంతో దెందులూరు నియోజకవర్గంలో సంక్షేమాభివృద్ధిని చిత్త శుద్ధితో అమలు చేసి చూపానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం పెదవేగి మండలంలోని ఎంఆర్‌సీ కాలనీ, లక్ష్మీపురం, దిబ్బగూడెం, పెదవేగి, న్యాయంపల్లి, కూచింపూడి, రామశింగవరం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ 5 ఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలో 179 జగనన్న కొఠారు కాలనీలు ఏర్పాటు చేశామని, 25 వేల మందికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇచ్చామని చెప్పారు. దెందులూరు నియోజకవర్గంలో రూ.32 కోట్లతో 80 గ్రామ సచివాలయాలు, రూ.18 కోట్లతో 82 రైతు భరోసా కేంద్రాలు, రూ.12 కోట్లతో 66 వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు, రూ.18 కోట్లతో కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూసిన తమ్మిలేరుపై బలివే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల కలలను సాకారం చేస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.350 కోట్లతో గ్రామాల్లో సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, నియోజకవర్గం మీదుగా వెళ్లే ప్రధాన రహదారులను నిర్మించి ప్రజలకు తిరుగులేని రవాణా వ్యవస్థను ఏర్పాటు చేశామని అబ్బయ్యచౌదరి గుర్తు చేశారు. ప్రజల విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రూ.250 కోట్లతో 5 కొత్త సబ్‌స్టేషన్లను నిర్మించడంతోపాటు అనేక గ్రామాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను, వందల కిలోమీటర్ల మేర నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిపక్షాలు దమ్ముంటే రోడ్ల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సభాముఖంగా సవాల్ చేశారు. దుగ్గిరాల్లో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధిని చేసి చూపామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.3,400 కోట్లు అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, పెదవేగి సొసైటీ అధ్యక్షుడు పెనుమాక సుబ్బారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, నాయకులు మెట్లపల్లి సూరిబాబు, ఇతర పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జగనన్న నేతృత్వంలో అభివృద్ధి పథంలో గ్రామాలు

దెందులూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో పాలన పరమైన సంస్కరణలు చేపట్టి ప్రజలందరూ సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకున్నారని, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి స్నేహితుడు ఎన్ఆర్ఐ సుశీల్‌కుమార్ అన్నారు. శనివారం దెందులూరులో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి లండన్‌లో తనకు మంచి స్నేహితుడని, కొఠారు రామచంద్రరావు మాదిరిగానే సేవ చేయాలన్న తపనతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామాలన్నీ రూపురేఖలు మారాయన్నారు. అబ్బయ్యచౌదరి ఖచ్చితంగా విజయం సాధిస్తారని సుశీల్‌కుమార్ అన్నారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని పరిశీలించే సందర్భంలో ఏలూరు రూరల్ మండలం కలకుర్రుకు చెందిన వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఆయన కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు.

ఎంపీ కోటగిరి ప్రచారం

దెందులూరు: రాష్ట్రాభివృద్ధి, ప్రజలకు భద్రత కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ కోరారు. శనివారం దెందులూరు పెదదళితపేట, చినదళితపేటలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఎంపీ వెంట కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టాలీలానవకాంతం గంగరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, పార్టీ జిల్లా కార్యదర్శులు చల్లా మేరిరాజు, కట్టా ఏసుబాబు, తొత్తడి కృష్ణ, గొరిపర్తి శ్రీనివాసరావు, క్రీస్తురాజు,సునీల్, గుంపుల ఇస్రాయేలు, బళ్ల విజయ్‌కుమార్ ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

పెదవేగి : గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి చూసి ఓటు వెయ్యాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి పెదవేగి మండలం రాయన్నపాలెంలో శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరిని, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్ పర్వతనేని రమాదేవి, ఎంపీటీసీ మట్టా రాగిణి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు


పెదపాడు: రామచంద్రపురంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు అందించామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు శివారు రామచంద్రపురంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, మండల వైఎస్ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి,ఎంపీటీసీ కర్రె మరియమ్మ, ఉపసర్పంచ్ చేపేని కృష్ణ, సచివాలయ కన్వీనర్ రెళ్ల రమణ, సంగాపు తిరుపతిరావు, గోకా శంకరరావు, విజ్జి కాళిదాసు పాల్గొన్నారు. పెదపాడు మండల కన్వీనర్ ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ అప్పన వీదులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెదపాడు మండల వైఎస్ ఎంపీపీ అప్పన పద్మావతి, సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, ఎంపీటీసీ బుద్దే రామసీత పాల్గొన్నారు.

పింఛన్‌దారుల పడిగాపులు


భీమడోలులో ఓ బ్యాంకులో పింఛన్ నగదు కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

భీమడోలు: చంద్రబాబు అనుచరుల ఫిర్యాదు కారణంగా పింఛన్‌దారులు అవస్థలు పడుతున్నారు. నాలుగు రోజుల నుంచి పింఛన్ సొమ్ము కోసం అవ్వా తాతలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పడిగాపులు కాస్తున్నారు. మండుటెండల్లో పండుటాకులు, వితంతువులు, అనారోగ్యంతో బాధపడుతున్న, వారు వికలాంగులు ఆపసోపాలు పడుతూ బ్యాంకుల వద్ద నగదు కోసం ఎదురు చూస్తున్నారు. జగనన్న ప్రభుత్వంలో ఒకటో తేదీన వలంటీర్లు ఇంటింటికీ వచ్చి చేతికి సొమ్ములు ఇస్తుంటే టీడీపీ అడ్డుకుంది. తమకు ఈ స్థితికి కారణమైన చంద్రబాబు. పవన్, పురందరేశ్వరిని పింఛన్‌దారులు దుమ్మెత్తిపోస్తున్నారు. వారికి తగిన బుద్ధి చెప్తామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 9,123 మందికి పింఛన్‌దారుల్లో 2వేల మందికి మినహా 7,123 మందికి వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారు. వికలాంగులు, బ్యాంకు ఖాతాలు లేని వారు, మంచానికి పరిమితమైన 2వేల మందికి ఇంటింటికీ వెళ్లి సచివాలయ ఉద్యోగులు పింఛన్ సొమ్ము అందించారు. పింఛన్‌దారులతోపాటు వారి కుటుంబ సభ్యులను తీసుకుని రావడంతో బ్యాంకులు జనంతో కిటకిటలాడుతున్నాయి. ఈ బాధలు తట్టుకోలేక పింఛన్‌దారులు ప్రైవేటు సెంటర్ల నిర్వాహకులను ఆశ్రయిస్తున్నారు. వారు రూ.3వేలకు సర్వీస్ ఛార్జీ కింద రూ.30 తీసుకుని రూ.2,970 ఇస్తున్నారు.

పింఛన్‌దారుల పాట్లు

ఉంగుటూరు: బ్యాంకులో పింఛన్ సొమ్ము జమ కావడంతో లబ్ధిదారులు వాటిని తీసుకునేందుకు మండుతున్న ఎండలో బ్యాంకులకు వెళ్లాల్సి వస్తోంది. బ్యాంకులవద్ద క్యూలో నిలబడి వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ఉంగుటూరు యూనియన్ బ్యాంకువద్ద శనివారం ఉదయం పింఛన్ లబ్ధిదారులు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు. ఉంగుటూరులో 754 మంది లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ చేశారు. 313 మంది లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పెన్షన్ అందజేస్తున్నారు. రోజువారీ ఖాతాదారులకు తోడుగా పింఛన్‌లబ్ధిదారులు బ్యాంకును రావడంతో అక్కడ పరిస్థితి అధ్వానంగా మారింది. చంద్రబాబు నిర్వాహకం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని లబిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గతంలో వలంటీర్లు ఇంటికి తీసుకువచ్చి పెన్షన్ అందించేవారని ఆ ప్రక్రియను చంద్రబాబు కారణంగా నిలుపుదల చేశారని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వలంటీర్ల రాజీనామా


వెంకట్రాజపురంలో రాజీనామా పత్రాలతో వలంటీర్లు

గణపవరం: వలంటీర్ల సేవలపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, నిమ్మగడ్డ రమేష్ చేసిన కుట్రలకు నిరసనగా గణపవరం మండలం వెంకట్రాజపురం గ్రామానికి చెందిన వలంటీర్లు శనివారం రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాలను సర్పంచ్ మల్లంపల్లి సురేష్‌కు అందజేశారు.

మూకుమ్మడి రాజీనామా

ఉంగుటూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు మద్దతుగా రావులపర్రులోని 12 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. గ్రామ కార్యదర్శికి వారు రాజీనామా పత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు గాది రమణ, నాయకులు వారికి అండగా ఉంటామని అన్నారు.

పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు
- గణపవరం మండలంలో విస్తృత ప్రచారం


గణపవరం: కాశిపాడు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు


గణపవరం: వాసుబాబును గెలిపించాలని ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు


నిడమర్రు: బావాయిపాలెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆదివల్లి రమణి


భీమడోలు: ఎంఎంపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


భీమడోలు: గుండుగొలనులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

గణపవరం: సంక్షేమ పథకాలను అవినీతి, పక్షపాతం లేకుండా పారదర్శకంగా ప్రజలకు అందించిన వైఎస్ జగన్‌కు, ఇచ్చిన హామీలను విస్మరించే చంద్రబాబుకు తేడా గమనించి ప్రజలు విజ్ఞతతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వైఎస్సార్ సీపీ ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరం మండలం కాశిపాడు, చిలకంపాడు, వీరేశ్వరపురం, వాకపల్లి, వల్లూరులో ఆయన ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సారథ్యంలో రాష్ట్రం సంక్షేమ రాజ్యంగా అవతరించిందని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని వాసుబాబు కోరారు. గ్రామాల్లోని ప్రజలు, మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము, ఎంపీటీసీ సభ్యులు జంపన పద్మావతి, పెచ్చెట్టి వెంకటనారాయణ, సర్పంచ్‌లు కోట నాగేశ్వరరావు, ఆదిమూలం శ్రీనివాస్, అడబాల రవి, సొసైటీ అధ్యక్షులు కోట సత్యనారాయణ, పుల్లేటి నాగరాజు, జంపన రమేష్‌రాజు, కోరుపోలు అప్పారావు పాల్గొన్నారు.

కూటమి బూటకపు హామీలు నమ్మవద్దు

గణపవరం: అధికారం దక్కించుకోవాలన్న ఏకైక లక్ష్యంతో పచ్చబ్యాచ్ ప్రభుత్వంపై రోజుకో రకంగా దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోందని, ప్రజలు వాస్తవాన్ని గ్రహించి వారికి బుద్ధి చెప్పాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పిలుపు ఇచ్చారు. శనివారం రాత్రి గణపవరంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గణపవరం శివారు గాంధీనగర్ నుంచి వాసుబాబు ప్రచార రథం వెంట భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు ర్యాలీ నిర్వహించారు. అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం ఏనాడూ ఆలోచించని చంద్రబాబు ఇప్పుడు అనేక హామీలతో మేనిఫెస్టో ప్రకటించి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని వాసుబాబు విమర్శించారు. జగన్ ప్రకటించిన కొత్త మేనిఫెస్టోలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ అనంతలక్ష్మి, గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము, సర్పంచ్ మూర అలంకారం, సొసైటీ అధ్యక్షుడు కొనిశెట్టి రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాకర్ల శ్రీను, సరిపల్లె చిన్నా, రుద్రరాజు సుబ్బరాజు, పెన్మెత్స రవి, అవంతి సత్తిబాబు, కూసంపూడి రామకృష్ణ, మాదేటి సురేష్, వేగేశ్న సుబ్బరాజు, వెజ్జు వెంకటేశ్వరరావు, కొండేటి వెంకటరత్నం, రొంగల శ్రీను, నంద్యాల శేఖర్, దండు రవి, గాదిరాజు అబ్బాస్, తెనాలి సునీల్ , శెట్టి రాజా, మహ్మద్ జానీ, బత్తి సీతామహాలక్ష్మి, పసుపులేటి నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ కాశీ, ఉండి అంతర్వేది పాల్గొన్నారు.

భర్త విజయం కోసం భార్య ప్రచారం

నిడమర్రు: ఉంగుటూరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు అఖండ విజయంతో గెలిపించాలని ఆయన సతీమణి ఆదివల్ల రమణి ప్రజలను కోరారు. శనివారం బావాయిపాలెం గ్రామ సచివాలయం పరిధిలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నవరత్న పథకాల మేనిఫెస్టో కరపత్రాలతో ప్రచారం చేశారు. వాసుబాబును ఎమ్మెల్యేగా, సునీల్ కుమార్‌ను ఎంపీగా గెలిపించేందుకు ఫ్యాను గుర్తుకు ఓట వేయాలని కోరారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే మరదలు ప్రవీణ, గ్రామ బాధ్యులు, స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగశేషు, సర్పంచ్ ముత్యాల పద్మావతి బాలాజీ, పార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బయ్య, ఎంపీటీసీ ముత్యాల సుబ్బలక్ష్మి తదితరులున్నారు.

నవరత్నాలు పేదల పాలిట వరం

భీమడోలు: జగనన్న మేనిఫెస్టోలో పేర్కొన్న నవరత్న పథకాలు పేదల పాలిట వరమని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ అన్నారు. మండలంలోని పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురం, గుండుగొలను గ్రామాల్లో శనివారం రాత్రి ఎన్నికల మేనిఫెస్టోను ఇంటింటికీ అందిస్తూ ప్రచారం చేసారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపి అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, సర్పంచులు దాయం సుజాత ప్రసాద్, పాము సునీత, ఎంపీటీసీలు గంటా శ్రీను, ఇంజేటి జూనియర్, అంబటి దేవీ, విద్యావేత్త పుప్పాల గోవర్ధన రామానుజం, పెద్దలు పుప్పాల రామ్మోహనరావు, పుప్పాల బుజ్జులు, పుప్పాల వెంకట్రామయ్య, పెద్దిరెడ్డి నారాయణమూర్తి, మండల కార్యదర్శి జీవీ రాజు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. గుండుగొలనులో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ డోకల వాసంతి, సొసైటీ డైరెక్టర్ నంద్యాల సుబ్బరాజు, రాష్ట్ర నాయకులు వగ్వాల అచ్యుతరామారావు, వార్డు సభ్యులు గొటికల మురళీ, నల్ల శంకర్ ప్రచారం చేశారు.

పోలింగ్‌కు ఈవీఎంలు సిద్ధం

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో 214 పోలింగు కేంద్రాలకు 256 ఈవీఎంలు సిద్ధం చేస్తున్నట్టు ఉంగుటూరు ఆర్వో ఖాజావలి తెలిపారు. ఈవీఎంలలో బ్యాలెట్ పత్రాలను పొందుపరిచే ప్రక్రియ శనివారం ప్రారంభించామన్నారు. ఈ ప్రక్రియ ఆది, సోమవారాల్లో కొనసాగుతుందని ఆర్వో వివరించారు. ఈ పనులను ఎన్నికల పరిశీలకుడు కృష్ణకాంత్‌పాఠక్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

ఉంగుటూరు: ఎన్నికల నియమావళి నిబంధనలు పాటించాలని ఉంగుటూరు ఆర్వో ఖాజావలి అన్నారు. శనివారం నారాయణపురం జిల్లాపరిషత్ హైస్కూల్లో పోలింగు అధికార్లకు శిక్షణనిచ్చారు. పోలింగు నిర్వహణలో ప్రతి స్థాయిలో తగుజాగ్రత్తలు పాటించాలని ఆర్వో ఖాజావలి సూచించారు. ఏఆర్వో వెంకటశివయ్య, మాస్టర్ ట్రైనర్లు శిరిమామిళ్ల పెద్దిరాజు శీతాల సత్యనారాయణ, దుర్గారావు, హరికృష్ణ, జగదీష్ తదితరులు శిక్షణ ఇచ్చారు.



ఆర్వో ఖాజావలి పర్యవేక్షణలో ఈవీఎంలను సిద్ధం చేస్తున్న ఎన్నికల సిబ్బంది